# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 16-03-2016**

ఇటీవలి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఎటువంటి అవాంతరాలు లేకుండా దిగ్విజయంగా ముగిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారికి సమ్మక్క సారలమ్మ ట్రస్టు బోర్డు సభ్యులు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. అధికారిక నివాసంలో సిఎంను కలిసి అమ్మవారి కానుకలు అందించారు. అమ్మవారి గద్దెనుంచి తెచ్చిన పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలను ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ ప్రధాన పూజారులు అందచేశారు. అమ్మవారి బంగారాన్ని బహూకరించి దీవించారు.

జాతరకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వుండేందుకు రూపాయలు 154 కోట్లు అదనపు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటితో రోడ్లు, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలను కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఇంద్రకరణ్ రెడ్డి, చందూలాల్, సమ్మక్క సారలమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాక లింగయ్య, సభ్యులు అజ్మీరా జవహర్ లాల్, పొరిక కస్నా నాయక్, సాయిబాబా, సన్నగుండ్ల సాంబలక్ష్మి తో పాటు ప్రధాన పూజారులు సిద్దబోయిన జగ్గారావు, కొక్కెర కృష్ణ, కాక సారయ్య, కాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాగా మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలను ఖర్చుచేసిన వరంగల్లుకు చెందిన భక్తుడు వద్దిరాజు రవిచంద్రను సిఎం కేసిఆర్ ఈ సందర్భంగా అభినందించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన వెంకటేశ్వర స్వామి ప్రతిమను సిఎంకు ఆయన అందచేశారు.

**సిపిఆర్ఓ టు సిఎం**